# She teams are playing a vital role in providing a sense of protection and support to women: CP DS Chauhan IPS

DECCAN NEWS SERVICE
HYDERABAD



Rachakonda CP D.S. Chauhan IPS., visited She Teams Office of Rachakonda at LB Nagar and interacted with the staff to understand the work and functioning of She Teams and discussed about the same at CP Camp Office. DCP LB Nagar Sunpreeth Singh IPS., DCP She Teams, Saleema IPS., ACP She Teams S. Venkat Reddy, ACP LB Nagar Sridhar Reddy and other staff participated.

CP exhorted the She Teams to act tough and strict with eve teasers and exhibit zero tolerance towards them. Continuous patrolling and decoy operation should be conducted to catch eve - teasers and to provide a safe and secure environment to girls and women.

Cyber stalkings also need to be focused upon and a comprehensive action plan should be made to curb Cyber - Stalking. Awareness programs should be conducted in colleges and work places for girls and women.

They should be given confidence and trust to reach out to police in case of need. CP commended the efforts of She Teams for creating a peaceful society for women.

# Rachakonda Police to launch 'She for Her' programme

CITY BUREAU
Hyderabad

In the coming days, the Rachakonda Police will launch a unique student-engagement initiative titled 'SHE for HER', which will be specifically aimed at training girl students in women safety and cyber security, Rachakonda Commissioner of Police D S Chauhan on Monday said.

Chauhan, while interacting with the members of She Teams, said, "In future we are going to start 'SHE for HER Programme' for college students. From each college, one or two girl students will be designated as SHE for HER and will be trained in women's safety and security awareness and education."

He also discussed the roadmap for women and girl safety in the year ahead. Chauhan visited the office of the She Teams and also met DCP Saleema and the other women constables who were part of the initiative started to ensure the safety of women and girls.

Interacting with the women constables working with the She Teams, Chouhan said that the Rachakonda Police will be conducting cyber awareness programme in all educational institutions.



*Rachakonda Police Commissioner D S Chauhan with SHE Team members on Monday.*

He said cyberstalking also needs to be focused upon and a comprehensive action plan made to curb the crime. Chauhan directed the She Teams to act tough against eve-teasers and show zero tolerance towards them.

"Continuous patrolling and decoy operations should be conducted to catch eve-teasers and to provide a safe and secure environment to girls and women.

Awareness programs should be conducted in all educational institutions, workplaces, and residential areas for girls and women," he instructed. The Rachakonda Commissioner of Police also instructed the officials to ensure that the management of hostels followed rules mandated for running the facility.

## ఆమె కోసం..

కళాశాలకు ఇద్దరు చొప్పున ఎంపిక | ప్రత్యేక బాధ్యతలు అప్పగింత | సైబర్ మోసాలపై, సైబర్ స్టాకింగ్‌పై అవగాహన

# అన్ని విద్యాసంస్థల్లో సదస్సులు

- మహిళల భద్రత కోసం నిరంతరం గస్తీ
- రాచకొండ సీపీ, డీఎస్ చౌహాన్

మన్సూరాబాద్, జనవరి 9: ఈవ్ టీజర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు మహిళలు, యువతుల భద్రతకు పెద్దపీట వేసే విధంగా షీ టీమ్స్ బృందాలు పని చేయాలని రాచకొండ పోలీసు కమిషనర్ డీఎస్ చౌహాన్ సూచించారు. ఎల్బీనగర్‌లోని రాచకొండ సీపీ క్యాంప్ కార్యాలయం ప్రాంగణంలోని షీ టీమ్స్ కార్యాలయాన్ని సోమవారం సీపీ సందర్శించారు. షీ టీమ్స్ సిబ్బందితో ఆయన మాట్లాడి, వారి పనితీరును తెలుసుకున్నారు. డీసీపీ, షీటీమ్స్ ఇన్‌చార్జి సలీమా, షీ టీమ్స్ ఏసీపీ ఎస్. వెంకట్‌రెడ్డితో పాటు షీటీమ్స్ బృందంలోని 300 మంది సిబ్బందితో సీపీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మహిళలు, బాలికల భద్రత కోసం 2023లో చేపట్టనున్న కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా సీపీ డీఎస్ చౌహాన్ మాట్లాడుతూ.. ఏడో తరగతి నుంచి విశ్వవిద్యాలయం స్థాయి వరకు అన్ని విద్యా సంస్థల్లోనూ విద్యార్థులకు సైబర్ నేరాలు, మోసాలు, జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.



ఎల్బీనగర్‌లోని షీటీమ్స్ కార్యాలయాన్ని సందర్శించిన అనంతరం షీటీమ్స్ ఇన్‌చార్జి, డీసీపీ సలీమాకు పలు సూచనలు చేస్తున్న రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

### విద్యార్థుల భాగస్వామ్యంతో..

కళాశాల విద్యార్థుల కోసం భవిష్యత్తులో 'ఆమె' అనే పేరుతో ఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి కళాశాల నుంచి ఇద్దరు చురుకైన బాలికలను గుర్తించి, ఆమె కోసం ఆమె నిర్వహించాల్సిన బాధ్యతలపై షీటీమ్స్ అవగాహన కల్పిస్తుందన్నారు. మహిళలు, యువతుల భద్రత కోసం నిరంతరం గస్తీ, డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహిస్తామన్నారు. షీటీమ్స్ ప్రత్యేక బృందాలు గత మూడు రోజుల్లో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి 50 మంది ఈవ్ టీజర్లను పట్టుకోవడం జరిగిందని తెలిపారు.

### అన్ని ప్రాంతాల్లో 24X7 భద్రత..

సైబర్ స్టాకింగ్‌ను అరికట్టడానికి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని షీటీమ్స్ ఇన్‌చార్జికి సూచించారు. మహిళలు, యువతుల భద్రత కోసం షీటీమ్స్ చేపడుతున్న కార్యక్రమాలపై విద్యాసంస్థల్లో చదివే యువతులు, ఉద్యోగాలు చేసే, కాలనీల్లో నివసించే మహిళలకు అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన సమయంలో పోలీసులను ఎలా సంప్రదించాలనే అంశాన్ని తెలియజేయాలని తెలిపారు. యువతులు, బాలికలు నివాసముండే వసతి గృహాలు, హాస్టళ్లు, మహిళా హాస్టళ్లు, పెయింగ్ గెస్టుల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా యాజమాన్యాలకు సెక్యూరిటీ కమాండ్‌లను నిర్వహిస్తామన్నారు. మహిళలు, యువతులు ఉండే హాస్టళ్లు తదితర గృహాల్లోని కాంపౌండ్ వాల్స్ 5 అడుగుల ఎత్తు కంటే ఎక్కువగా ఉండే విధంగా సదరు యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణతో పాటు అక్కడికి వచ్చే సందర్శకుల పేర్లను రిజిస్టర్ చేయాలని తెలిపారు. బాలికలు, మహిళల భద్రత కోసం షీటీమ్స్ 24X7 పని చేయాలని, బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ మొబైల్స్‌ను అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. మహిళల భద్రత, శాంతియుత సమాజాన్ని నెలకొల్పేందుకు షీటీమ్స్ చేస్తున్న కృషిని సీపీ డీఎస్ చౌహాన్ అభినందించారు.

# పోకిరీలకు సింహస్వప్నం షీ టీమ్స్

- మహిళలకు పూర్తి భరోసా
- త్వరలో 'ఆమె కోసం ఆమె' ప్రారంభం
- విద్యా సంస్థల్లో సైబర్ అవగాహన కార్యక్రమాలు
- ప్రతి కళాశాల నుంచి చురుకైన విద్యార్థుల ఎంపిక




**నవతెలంగాణ -సిటీబ్యూరో/హయత్‌నగర్**

పోకిరీలకు సింహస్వప్నంగా రాచకొండ షీ టీమ్స్ నిలిచాయి. మహిళలకు పూర్తి భరోసాను కల్పిస్తున్నాయి. మహిళలు, యువతులను వేధించే ఆకతాయిల ఆగడాలను అరికడుతున్నాయి. రాచకొండ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన డీఎస్ చౌహాన్ మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. డీసీపీ సన్‌ప్రీత్‌సింగ్, షీటీమ్స్ డీసీపీ సలీమాతోపాటు ఏసీపీలు వెంకటరెడ్డి, శ్రీధర్‌రెడ్డిలను షీటీమ్స్ పనితీరుపై సీపీ అడిగి తెలుసుకున్నారు. ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంపు కార్యాలయంలో అధికారులతో సీపీ చర్చించారు. టీమ్‌లో దాదాపు 300 మందికిపైగా మహిళా కానిస్టేబుళ్లు పనిచేస్తున్నారని అధికారులు సీపీ దృష్టికి తీసుకెళ్లారు. బాలికల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. గత మూడు రోజుల నుంచి షీ టీం ప్రత్యేక డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి 50 మంది ఈవ్ టీజర్లను పట్టుకున్న తీరును సీపీకి వివరించారు. ఈ ఏడాది 2023 సంవత్సరానికిగాను మహిళలు, బాలికల భద్రత కోసం రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నారు. 7వ తరగతి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు అన్ని విద్యా సంస్థల్లో సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కసరత్తు మొదలు పెట్టారు. ప్రత్యేకంగా కళాశాల విద్యార్థుల కోసం 'ఆమె కోసం ఆమె' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఇందుకుగాను ప్రతీ కళాశాల నుంచి ఒకరు లేదా ఇద్దరు చురుకైన విద్యార్థినులను గుర్తించి, వారికి 'ఆమె కోసం ఆమె' అని నామకరణ చేయనున్నారు. ముఖ్యంగా షీ టీమ్స్ పనితీరు, వారు చేస్తున్న కార్యక్రమాలలో అమ్మాయిలకు శిక్షణ ఇవ్వనున్నారు.

## కఠినంగా వ్యవహరించాలి

ఆకతాయిలు, పోకిరీల పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులకు రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ ఆదేశించారు. పోకిరీల వేధింపుల నుంచి బాలికలను, మహిళలను రక్షించడంతోపాటు పోలీసుల పట్ల వారిలో గౌరవాన్ని, పూర్తి భరోసాను నింపాలన్నారు. రాచకొండ అర్బన్, గ్రామీణ వాతావరణం రెండు కలయికలుండటంతో అన్ని ప్రాంతాల్లో నిరంతరం పెట్రోలింగ్‌తోపాటు డెకాయ్ ఆపరేషన్ నిర్వహించాలని సూచించారు. సైబర్ స్టాకింగ్‌ను అరికట్టడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అన్ని విద్యాసంస్థలు, కార్యాలయాలు, నివాస ప్రాంతాలలో పోకిరీలు, సైబర్ నేరాలతోపాటు ఇతర నేరాలపై తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అవసరమైతే భయం లేకుండా పోలీసులను సంప్రదించే విధంగా మహిళలకు విశ్వాసం, నమ్మకాన్ని కల్పించాలన్నారు. అవగాహన కల్పించేందుకు బాలికల వసతి గృహాల యజమానులు కృషి చేయాలన్నారు. మహిళా హాస్టల్స్‌లో ఉంటున్న వారి కోసం (పేయింగ్ గెస్ట్) భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాలతోపాటు సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఐదడుగుల కాంపౌండ్ వాల్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# మహిళల భద్రత, రక్షణలో షీటీంల కీలకపాత్ర

- 7వ తరగతి నుంచి డిగ్రీ వరకు సైబర్ సెక్యూరిటీపై శిక్షణ
- అవగాహన కార్యక్రమంలో సీపీ డీఎస్ చౌహాన్

**హైదరాబాద్ సిటీ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి):** మహిళల భద్రత, రక్షణ కల్పించడంలో షీటీమ్స్ కీలకపాత్ర పోషిస్తాయని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఎల్బీనగర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం షీటీమ్స్ సిబ్బందితో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భౌతికంగా జరిగే వేధింపులతో పాటు సైబర్ వేధింపులపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మహిళలు, విద్యార్థినుల భద్రతపై పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ సందర్భంగా షీటీమ్స్ సిబ్బందికి సీపీ వివరించారు. సైబర్ అవేర్‌నెస్‌లో భాగంగా 7వ తరగతి నుంచి యూని వర్సిటీల స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు. ముందుగా ఆయా కాలేజీలు, స్కూళ్లలో ఇద్దరు విద్యార్థి నులకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా ఇతర విద్యార్థినులకు అవగాహన కల్పించాలని సూచించారు. పెట్రోలింగ్ పెంచడం, డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించడం పెంచడం ద్వారా పోకిరీలు, ఈవ్‌టీజర్లను పట్టుకోవడం తద్వారా మహిళలు సురక్షి తంగా ఉంటున్నామన్న సందేశాన్ని పంపాలని కోరారు. ఈ సందర్భంగా గడిచిన మూడు రోజులుగా నిర్వహించిన డెకాయ్ ఆపరేషన్‌లలో 50 మంది ఈవ్ టీజర్లను అదుపులోకి తీసుకొని వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. కేసుల తీవ్రతను బట్టి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. హాస్టల్స్ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థినుల రక్షణ కోసం సేఫ్టీ ప్రాజెక్ట్‌లో భాగంగా ఆయా హాస్టళ్ల నిర్వాహకులతో మాట్లాడాలని సూచించారు. కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, డ్రగ్స్‌ను కట్టడి చేయాలని సూచించారు. కార్యక్రమం లో షీటీమ్స్ డీసీపీ సలీమా, ఏసీపీ వెంకటరెడ్డితోపాటు 300 మంది మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



మహిళా కానిస్టేబుళ్లతో సీపీ డీఎస్ చౌహాన్

## సరూర్‌నగర్ ఠాణాను సందర్శించిన సీపీ

**దిల్‌సుఖ్‌నగర్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) :** రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ సోమవారం సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికం గా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీతారాంతో పాటు, స్టేషన్ సిబ్బందితో పలు అంశాలను చర్చించారు. స్టేషన్‌లోని అన్ని గదులతో పాటు లాకప్‌లను పరిశీలించారు. సిబ్బంది విధినిర్వహణ తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు స్టేషన్ పరిధిలోని ముఖ్య ప్రాంతాలు, సున్నిత ప్రదేశాల గురించి ప్రశ్నించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం స్టేషన్‌లోని సిబ్బంది, అధికారుల సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సరూర్ నగర్ ఇన్‌స్పెక్టర్ సీతారాం స్టేషన్ విధి నిర్వహణ తీరును కమిష నర్‌కు వివరించారు.